# జగన్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు..!

**-పార్టీలు, రాజకీయాలకు అతీతంగా లబ్ది చేకూరుస్తున్న ఏకైక ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం-గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్సీ పోతుల సునీత, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి**



బ్రోచర్లు అందిస్తున్న ఎమ్మెల్సీ పోతుల సునీత, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

**ఉరవకొండ, జూన్ 26 ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి ముఖ్య మంత్రి అయిన తరువాత పార్టీలు, రాజకీయాలకు అతీతంగా కేవలం అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఎమ్మెల్సీ, వైసీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోతుల సునీత, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం గంజికుంట గ్రామంలో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగగా వారు పాల్గొన్నారు. వారు గ్రామానికి చేరుకోగానే వైసీపీ శ్రేణులు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఇంటింటికీ వెళ్లిన వారు గడిచిన నాలుగేళ్లలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ వ్యక్తిగత లబ్దిని వివరించే బ్రోచర్లు అందించి సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పోతుల సునీత, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశవరరెడ్డి మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వం అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలను ఎలా కత్తిరించాలని ఆలోచన చేస్తే నేటి వైసీపీ ప్రజా ప్రభుత్వం అర్హులందరినీ వెతికితీసి మరీ లబ్ది చేకూరుస్తోందన్నారు. ఇన్ని మంచి పనులు చేస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిను మరోసారి ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ అనీల్‌కుమార్, ఎంపీపీ రమావత్ దేవి, వైస్ ఎంపీపీ సుశీలారాణి, నాయకులు ప్రసాద్‌రెడ్డి, వెంకటరెడ్డి, వశికేరి రమేష్, ఉస్మాన్, నల్లబోతుల రాజు, అరుణమ్మ, ప్రభుదాస్, రఘుపతి, కిరణ్, వెంకటేశులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



మహిళలతో సమస్యలపై ఆరా తీస్తున్న ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే తదితరులు

# సమగ్ర విచారణ చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోండి

**-గురుకులం సందర్శనలో ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, సర్పంచ్ మీనుగ లలిత -విచారణకు వచ్చిన ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఐఎస్ సెక్రెటరీ పావనమూర్తిను కోరిన ప్రజాప్రతినిధులు**



ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఐఎస్ సెక్రెటరీ పావనమూర్తితో మాట్లాడుతున్న ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, సర్పంచ్ మీనుగ లలిత

**ఉరవకొండ, జూన్ 26 ప్రభాతవార్త :** మైనర్ బాలికపై అత్యాచార ఘటనపై సమగ్ర విచారణ చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, సర్పంచ్ మీనుగ లలిత కోరారు. సోమవారం ఉదయం వారు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీలోగల డా॥బి.ఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించి ప్రిన్సిపాల్ సునీతతో సమావేశమై ఘటనపై ఆరా తీశారు. గురుకులంలో మైనర్ బాలికపై ఇలాంటి అఘాయిత్యం జరుగడం బాధాకరమైన విషయమని అవేదన వ్యక్తం చేసి బాలికల ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు. ఈక్రమంలోనే గురుకులానికి ఘటనపై విచారణ నిమిత్తం వచ్చిన ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఐఎస్ సెక్రెటరీ పావనమూర్తిను కలిసి ఆయనతో కొద్దిసేపు చర్చించిన ప్రజాప్రతినిధులు బాధ్యులెవరూ ఎట్టిపరిస్థితుల్లోనూ శిక్ష నుండి తప్పించుకోకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వారి వెంట వార్డు సభ్యురాలు గురికాల ఓబుళమ్మ, స్థానిక వైసీపీ నాయకులు ఉన్నారు.

# ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోండి

**-వైసీపీ యువజన విభాగం జోనల్ ఇంచార్జ్ వై.ప్రణయ్‌రెడ్డి**

**-90శాతం రాయితీతో రైతులకు వ్యవసాయ పనిముట్లు పంపిణీ**



రైతులకు స్ప్రేయర్లు, ఆయిల్ ఇంజన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

**ఉరవకొండ, జూన్ 26 ప్రభాతవార్త :** ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని రైతులు పంటలు పండించి మంచి దిగుబడులు సాధించాలని వైసీపీ యువజన విభాగం జోనల్ ఇంచార్జ్ వై. ప్రణయ్‌రెడ్డి అన్నారు. ఉరవకొండ పట్టణంలోని మేజర్ గ్రామ పంచాయితీతోపాటు మండల పరిధిలోని వెలిగొండ, బూదగవి గ్రామాల్లోని 64 మంది రైతులకు వాటర్ షెడ్ కింద మంజూరైన 25 లక్షల రూపాయలు విలువచేసే పవర్ స్ప్రేయర్లు, టార్పాలిన్లు, ఆయిల్ ఇంజన్లను 90శాతం రాయితీతో పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై స్థానిక ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏ.సి. పార్వతమ్మ, వైస్ ఎంపీపీ యం.నరసింహులు, సర్పంచులు మీనుగ లలిత, రామాంజినేయులు, లక్ష్మీదేవిలతో కలిసి వాటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ ప్రభుత్వం వ్యవసాయానికి పెద్దపీట వేస్తోందని అందుకే రైతు భరోసా కేంద్రాల ద్వారా ఉన్న ఊళ్లోనే విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు అందించడంతోపాటు వాటర్‌షెడ్ కింద రాయితీతో పనిముట్లను అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్‌షెడ్స్ టెక్నికల్ ఆఫీసర్లు విశ్వనాథ్‌రెడ్డి, సతీష్, ఆగ్రోస్ ప్రతినిధులు శర్మ, సుబ్బయ్య, రాజు, వైసీపీ నాయకులు యం.బసవరాజు, ఏ.సి.ఎర్రిస్వామి, పామిడి సలీమ్, చంగల మహేష్, గట్టు ఎర్రిస్వామి, కె.గోవిందు, మీరం బాషా, వశికేరి మల్లికార్జున, పద్మావతి, బి.ఆసీఫ్, కమ్మటి రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవంపై ర్యాలీ

**నార్పల రూరల్, జూన్ 26 ప్రభాతవార్త**

అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి వారి ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వారి సహకారంతో సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చైల్డ్‌ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం వారు ర్యాలీ నిర్వహించారు. ముందుగా ఈ ర్యాలీ ఆరోగ్య కేంద్రం నుండి ప్రారంభమై గాంధీసర్కిల్ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రవీణ్‌కుమార్, డాక్టర్ సాధియ, పిహెచ్‌ఓ బాలాజీరావు, హెల్త్‌సూపర్‌వైజర్ అక్కులప్ప, హెల్త్ అసిస్టెంట్స్ మునిరెడ్డి, రాయుడు, పిహెచ్ఎన్ సరోజ, ఎఎన్ఎం అరుణ, చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కిం డిఆర్‌పి రమేష్‌యాదవ్, జోనల్ సూపర్‌వైజర్ పెద్దన్న, లింక్‌వర్కర్ మారుతిప్రసాద్, గురునారాయణ, విజయ్, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

# కె.శివరంలో అంగన్‌వ్వాడి నందు స్వాముహిక సీమంతం



శ్రీమంతం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**అమరాపురం, జూన్ 26, ప్రభాతవార్త:** మండల పరిధిలో కె.శివరం గ్రామంలోని అంగన్‌వ్వాడి కేంద్రం నందు గర్భవతులకు సామూహిక శ్రీమంతం కార్యక్రమాన్ని సోమవారం అంగన్‌వ్వాడి కార్యకర్తలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విచ్చేసిన మడకశిర ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి ముఖ్య అతిధిగా విచ్చేసి గర్భవతులను ఆశీర్వదించారు.అదేవిదంగా జడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి,ఎంపీపీ ఈరన్న,వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి,సర్పంచ్ చిత్తప్ప,మాజీ సర్పంచ్ ప్రసాద్,వక్కలిగ కార్పోరేషన్ డైరెక్టర్ గగణ అంబరీష్ బాబులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వ్వాడి కేంద్రాల ద్వారా చిన్న పిల్లలకు, గర్భవతులకు,బాలింతలకు పోషక లక్షణాలు కలిగిన ఆహారాన్ని అందించడంతో పాటు ఆరోగ్యకరంగా మేలుకవలు అవగాహన కార్యక్రమాలను అందిస్తున్నట్లు వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వ్వాడి కార్యకర్తలు కావ్య,రామక్క,భాగ్యమ్మ, పుట్టరంగమ్మలతో పాటు గర్భవతులు,వైకాపా నాయకులు పాల్గొన్నారు

# జగనన్న సురక్షలో ఎంపిడిఓ



సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిడిఓ నరేంద్రకుమార్

**అగళి, జూన్ 26 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎంపిడిఓ నరేంద్రకుమార్ పాల్గొన్నారు. నర్సాంబుధి కార్యక్రమంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొని 9 అంశాల గురించి ప్రజలకు తెలియజేశారు. 9 అంశాల్లో లబ్దిదారులకు చేరని పథకాల గురించి సర్టిఫికెట్ల గురించి వివరించారు. జగనన్న సురక్షపై అవగాహన కల్పించడంతోపాటు దాని ప్రయోజనాలను ఎంపిడిఓ నరేంద్రకుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి పద్మా తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ చార్జీలు తగ్గించాలని వామపక్షాల ధర్నా



వామపక్షాలు ధర్నా చేస్తున్న దృశ్యం

**గుత్తి, జూన్ 26 ప్రభాతవార్త :** ప్రజలపై పెనుభారం మోపుతూ పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ట్రాన్స్‌కో ఇఇ కార్యాలయం ఎదుట వామపక్షాలు ధర్నా నిర్వహించాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సర్దుబాటు చార్జీల పేరిట 30 వేల కోట్ల రూపాయల మేర ప్రజలపై భారం మోపిందని విమర్శించారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటు రద్దు చేయాలని, పెంచిన చార్జీలు తగ్గించాలని కోరుతూ అధికారులకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు నిర్మల, మండల కార్యదర్శి రామకృష్ణ, నాయకులు మద్దిలేటి, రాజు, కవిత, వెంకటరాముడు, వెంకటేష్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం ర్యాలీ

**-హాజరైన యుపీఎస్, సెబ్ సీఐలు, సివిల్ ఎస్, విద్యార్థులు**



అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం ర్యాలీ దృశ్యం

**ఉరవకొండ, జూన్ 26 ప్రభాతవార్త :** అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ సందర్భంగా సోమవారం ఉరవకొండ పట్టణంలో అవగాహన ర్యాలీ జరిగింది. పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ, మహాత్మా డిగ్రీ కళాశాలల విద్యార్థులతో జరిగిన ర్యాలీలో సెబ్ అధికారులు పాల్గొన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌వద్ద నుండి ప్రారంభమైన ర్యాలీ ప్రధాన వీధుల గుండా కొనసాగగా స్థానిక వైఎస్ఆర్ విగ్రహం కూడలిలో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు బానిసలైతే విలువైన జీవితాలు నాశనమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో యుపీఎస్, సెబ్ సీఐలు హరినాథ్, మారుతీరావు, సివిల్ ఎస్ఐ వెంకటస్వామి, ఆయా కళాశాలల ఎన్ఎస్ఎస్ అధికారులు అల్తాఫ్, రామాంజినేయులు, ఇషాక్ తదితరులు పాల్గొన్నారు.

# నిస్సహాయ స్థితిలోవున్న తల్లీ కూతుళ్లను ఆదుకోండి

**-తహాశీల్దార్‌కు విన్నవించిన డీజీహెచ్ఎస్ఎస్ నాయకులు**



తహాశీల్దార్ ఈరమ్మకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, జూన్ 26 ప్రభాతవార్త :** మండల పరిధిలోని రాకెట్ల గ్రామం ఎస్సీ కాలనీలోకు చెందిన నిస్సహాయ స్థితిలో వున్న ఎర్రమ్మ, ఆమె కుమార్తెలను ఆదుకోవాలని కోరుతూ తహాశీల్దార్ ఈరమ్మకు డీజీహెచ్ఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మీనుగ గోపాల్ సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకుంఠం ఎర్రిస్వామి కుమార్తె అయిన ఎర్రమ్మ తండ్రి మరణం తరువాత జీవనోపాధికై గ్రామం వదిలి వెళ్లిపోయారని ఇటీవలే ఆమె కుమార్తెతోపాటు గ్రామానికి వచ్చారని ఆమెకు రేషన్‌కార్డు, పెన్షన్, ఓటర్ గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీజీహెచ్ఎస్ఎస్ నాయకులు లత్తవరం చంద్రశేఖర్, ముష్టూరు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు,రైతుల సమస్యలు పరిష్కారానికే స్పందన కార్యక్రమం..... - తహశీల్దార్

**అనంతపురం రూరల్,జూన్26ప్రభాతవార్త:**

అనంత రూరల్ మండలంలోని ప్రజలు, రైతుల సమస్యలు పరిష్కారం కోసమే ప్రతి సోమవారం మండల స్థాయిలో స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అనంత తహశీల్దార్ శ్రీధరమూర్తి తెలిపారు.సోమవారం మండల కార్యాలయంలో ఆయన స్పందన కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకంచారు. ఈ స్పందన కార్యామానికి వివిధ సమస్యలకు గల 3 ఫిర్యాదులు వచ్చాయని ఆయన తెలిపారు. స్పందనలో వచ్చిన ఫిర్యాదుల ఎప్పటికి అప్పుడే పరిష్కరానికి కృషి చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ ప్రతాప్‌రెడ్డి,సీనియర్ అసిస్టెంట్ ఈశ్వర్‌రెడ్డి, ఏఎ వెంకటచలపతి,ఏపిఓ చంద్రకళ,వ్యవసాయశాఖ మండల అధికారిని శశికళ,ఆర్‌డబ్ల్యూఎస్ అంజినేయులు,వెటర్నీ డాక్టర్ ఉషా,ఐసిడిఎస్ సూపర్ వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యులను శిక్షించి ఘటనలు పునరావృతం కాకుండా చూడండి

**-స్పందనలో కలెక్టర్‌కు విన్నవించిన బీజేపీ నాయకులు**



స్పందనలో విన్నవిస్తున్న బీజేపీ నాయకులు

**ఉరవకొండ, జూన్ 26 ప్రభాతవార్త :** ఉరవకొండ డా॥బి.ఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో మైనర్ బాలికపై అత్యాచారం చేసిన వారిని, అందుకు సహకరించిన వారిని కఠినంగా శిక్షించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరుతూ జిల్లా కలెక్టర్ గౌతమికు జిల్లా కేంద్రం అనంతపురంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ గిరిజన మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు మూడ్ కేశవనాయక్, జిల్లా అధ్యక్షులు రంజిత్ చౌహాన్, ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆర్.అశోక్, గిరిజన మోర్చ ఐటీ విభాగం కన్వీనర్ ఎస్.గోపాల్‌నాయక్, ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శాంతకుమార్, అనంతపురం రూరల్ మండల కార్యదర్శి గణేష్ తదితరులు మాట్లాడుతూ విద్యాలయంలోనే అత్యాచార ఘటన చోటు చేసుకోవడం దారుణమన్నారు. గురుకులాల్లో విద్యార్థినులకు రక్షణ పెంచాలని కోరారు.

# అభివృద్ధికి చిరునామా వైసీపీ ప్రభుత్వం..!

**-వజ్రకరూరులో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి**



సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

**ఉరవకొండ, జూన్ 26 ప్రభాత వార్త :** వైసీపీ ప్రభుత్వం అభివృద్ధికి చిరునామాగా నిలుస్తోందని గ్రామాల్లో మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. వజ్రకరూరు మండల కేంద్రంలోని 1వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా మంజూరు అయిన నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం ఆయన భూమిపూజచేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా పాలన కొనసాగిస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని నేడు దేశంలోనే నంబర్ రాష్ట్రంగా నిలపడానికి సీయం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీను నెరవేరుస్తున్నారన్నారు. గ్రామాల్లో డ్రైనేజీలు, సీసీ రోడ్లు, ప్రభుత్వ భవనాలను ఏర్పాటు చేసి ప్రజలకు పాలనను చేరువ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోనలిసా, ఎంపీపీ రమావత్ దేవి, వైస్ ఎంపీపీ సుశీలరాణి, నాయకులు ప్రసాద్‌రెడ్డి, వెంకటరెడ్డి, వశికేరి రమేష్, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# నింబగల్లు గ్రామంలో కుష్టు వ్యాధిపై అవగాహన ర్యాలీ

**-కుష్టు రహిత సమాజం నిర్మాణానికి కృషి చేద్దామన్న ఆరోగ్య సిబ్బంది**



కుష్టు వ్యాధిపై అవగాహన ర్యాలీ దృశ్యం

**ఉరవకొండ, జూన్ 26 ప్రభాతవార్త :** మండల పరిధిలోని నింబగల్లు గ్రామంలో సోమవారం పాఠశాల విద్యార్థులతో పి.కౌకుంట్ల పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ పి.వి.అనికేత్ ఆధ్వర్యంలో కుష్టు వ్యాధి అవగాహన ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ఈనెల 26వ తేదీ నుండి జూలై 16 వరకు కుష్టు వ్యాధిపై ఇంటింటి సర్వే నిర్వహించడం జరుగుతోందన్నారు. హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటరమణ మాట్లాడుతూ కుష్టు వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. కుష్టు వ్యాధి లక్షణాలున్న వారిని గుర్తించడానికి నిర్వహిస్తున్న సర్వేలో రోగులను గుర్తించి వారికి సరైన వైద్యం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ చౌడప్ప, ఆరోగ్య సహాయకులు ప్రసాద్‌రావు, ఎంఎల్‌హెచ్‌పీ మౌనిక, ఏఎన్ఎం నాగమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష పథకంతో ప్రజలకు మరింత మెరుగైన సేవలు......

**ఇంటింటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్న ప్రజాప్రతినిధులు,అధికారులు.**



జగనన్న సురక్ష పథకం గురించి ప్రజలకు తెలుపుతున్న దృశ్యం

**అనంతపురం రూరల్, జూన్ 26 ప్రభాతవార్త: :** జగనన్న సురక్ష పథకంతో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడం జరుగుతుందని రుద్రంపేట సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్, అధికారులు ఏఈశ్రీనివాసరెడ్డి,డిటీ రాజా,ఇన్‌చార్జ్ ఈఓఆర్‌డి నరసింహారెడ్డి తెలిపారు.జగనన్న సురక్ష కార్యమ్రంపై రుద్రంపేట సచివాలయంలో సర్పంచ్ అధ్యక్షతన సోమవారం సచివాలయ కన్వీనర్లు,గృహా సారధుల,సచివాలయ సిబ్బంది,వలంటర్లీతో సమావేశం అధికారులు నిర్వహించి జగనన్న సురక్ష పథకం వలన ప్రజలకు కలిగే ప్రయోజనాలు గురించి వివరించారు. అనంతరం వారు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకుని జగనన్న సురక్ష పథకం వలన కలిగే ప్రయోజనాలను ప్రజలకు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి మంచి జరగాలన్న ఉద్యశ్యంతో సిఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఈ పథకంను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు.అర్హులైన ఏ ఒక్కరూ కూడా ఫలానా సేవలు,ఫలానా పథకం లబ్ది అందలేదనిచెప్పే అవకాశం ఉండకూడదని ప్రతి ఇంటికి వచ్చి మీ సమస్యలు తెలుసుకోవడం జరుగుతుందని ప్రజలకు తెలిపారు.ఈ పథకంలో కుల,ఆదాయ,జనన, మరణ,వివాహ, కుటుంబ సభ్యుల,ధ్రువీకరణ పత్రాలు,మ్యుటేషన్ లావాదేవీలు,ఆధార్‌కు పోన్ నెంబర్ అనుసంధానం,పంట సాగు హక్కు కార్డు,కొత్త రైస్ కార్డు,హౌస్ హోల్డ్ మాపింగ్ గల11 రకాల సేవలు ప్రజలకు ఎటువంటి రుసుం లేకుండా అందివడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మహబూబ్‌బీ,వార్డు సభ్యురాలు పద్మావతి, సచివాలయ కన్వీనర్లు అక్కులప్ప, ముత్యాలు, రమాదేవి, గృహాసారధులు, సచివాలయ సిబ్బంది,వలంటర్లీ పాల్గొన్నారు.

# కుష్టువ్యాది పై అవగాహన కార్యక్రమం

**బుక్కరాయసముద్రం జూన్ 26 ప్రబాతవార్త :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సోమవారం కుష్టువ్యాది పై అవగాహన పోస్టర్‌ను జిల్లా ఎంపీపీల సంఘం గౌరవ అధ్యక్షులు ఎంపీపీ సునీత గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగ వారు మాట్లడుతు ప్రతి ఆశా కార్యకర్త,వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి కుష్టు వ్యాదిపై అవగాహన కల్పించాలన్నారు.వైద్యాదికారి స్వాతిలక్ష్మి మాట్లడుతు కుష్టు వ్యాది పై జూన్ 26 నుండి జులై 16 వరకు ఇంటింట సర్వే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.కుష్టు వ్యాది లక్షణాలు చర్మంపై స్పర్శలేని రాగి రంగుమచ్చులు,పొడలు,లావుగా నొప్పితో కూడిన నరములు,కాళ్లచేతులు కండరాలలో బలహీనత చేతులు పాదాలు నరాలలో తిమ్మిర్లుగా అనిపించడం వాటితోపాటు కండ్లు పూర్తిగా మూసుకపోవడం,చెవి తుమ్మెలు మందంగా మారటం చర్మంపై బుడపలు ఉండటం కాళ్ళ నుండి చెప్పులు జారి పోవడం తదితిర లక్షణాలు కలిగి ఉండటం ఇవి కనిపిస్తే వెంటనే డాక్టర్లను సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు ఆసుపత్రి కమిటి సభ్యులుమనేరికొండమ్మ,సిహెచ్ఓ మోహన్‌రావు,సిబ్బంది చెన్నమ్మ,ఈశ్వరమ్మ,ఆశా కార్యకర్తలు తదితిరులు పాల్గొన్నారు.



కుష్టువ్యాది పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఎంపీపీ సునీత

# కెనరా బ్యాంకు మేనేజర్‌పై చర్యలను నిరసిస్తూ రైతుల ధర్నా

**- జాతీయ రహదారిపై బైటాయించి రైతులు ఆందోళన**



ధర్నా చేస్తున్న దృశ్యం

**విడపనకల్లు, జూన్ 26 ప్రభాతవార్త :** విడపనకల్లు కెనరా బ్యాంకు మేనేజర్ వీరకిషోర్ రైతులు, ఖాతాదారులతో అనుచితంగా వ్యవహారిస్తున్న ఘటనలు పునరావృతం అవుతుండడంతో సోమవారం రైతులు బ్యాంకు ఎదుట పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. బ్యాంకు మేనేజర్ చేసిన దు ప్రవర్తన, అన్యాయానికి వ్యతిరేకంగా నిరసనకు దిగారు. తమకు న్యాయం చేయాలని, సంబంధిత మేనేజర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బ్యాంకు మేనేజర్ చర్యల వల్ల తాము పడుతున్న కష్టాలు, ఎదురవుతున్న సవాళ్లను ఎత్తు చూపుతూ రైతులు తమ గోడు వెల్లబోసుకున్నారు. రుణ సదుపాయం నిరాకరించడం, వ్యవసాయ రుణాలపై అన్యాయంగా విపరీతమైన వడ్డీలు విధించడంపై మేనేజర్ చర్యలు ప్రదానంగా వున్నాయని రైతులు చెబుతున్నారు. రైతులు తమ వ్యవసాయ కార్యకలాపాలకు సకాలంలో ఆర్థిక సహాయాన్ని పొందలేకపోతున్నామని విలేకరుల ఎదుట వాపోయారు. విషయం తెలుసుకున్న ఉరవకొండ సిఐ బోయ శేఖర్ అక్కడికి చేరుకుని రైతులతో మాట్లాడి సర్దిచెప్పి ధర్నా విరమింపచేశారు.

# ఎడిసిసి బ్యాంకు డిపాజిట్లను రూ.2వేల కోట్ల లక్ష్యాన్ని సాధిద్దాం

**- ఏడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత**



సమావేశంలో మాట్లాడుతున్న ఏడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత

**అనంతపురం సిటీ, జూన్ 26 ప్రభాతవార్త :** ఎడిసిసి బ్యాంకు డిపాజిట్లను రానున్న ఆర్థిక ఏడాదిలోపు రూ.2వేల కోట్ల లక్ష్యాన్ని సాధిద్దామని ఏడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత పిలుపునిచ్చారు. జిల్లా సహకార బ్యాంకు కార్యాలయంలో 125వ మహాసభను సోమవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత మాట్లాడుతూ.. ఏడిసిసి బ్యాంకు ప్రస్తుతం రూ.1600 కోట్లు డిపాజిట్లు దాటిందని 2023-24 సంవత్సరంకు బ్యాంకు లక్ష్యాన్ని రూ.2వేల కోట్లు సాధించే దిశగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. అదే విధంగా నిరార్థక ఆస్తులు 6.13 శాతం ఉన్నాయని, వాటిని 5 శాతం లోపు తీసుకొద్దామని సూచించారు. రైతులకు పారదర్శక సేవలను అందిస్తున్నామని రైతులకు విరివిగా రుణాలను అందించే దిశగా తమ పాలక వర్గం కృషి చేస్తోందన్నారు. ఈ సందర్భంగా ఏడాదిపాలనలో అందించిన సేవలు రానున్న ఏడాదిలో బ్యాంకు అభివృద్దిని గురించి చర్చించారు. కార్యక్రమంలో పాలక వర్గ సభ్యులతోపాటు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి జగదీష్



పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**గార్లదిన్నె, జూన్ 26 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కల్లూరు గ్రామంలో జగదీష్ దాబాలో ఏర్పాటు చేసినటువంటి తెలుగుదేశం పార్టీ జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి జగదీష్ పుట్టినరోజు వేడుకలను తన మిత్రులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అట్టహాసంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. మొదటగా కేక్ కత్తిరించి ప్రతి ఒక్కరూ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారి స్నేహితులు మాట్లాడుతూ.. అందరికీ తలలో నాలుకల జగదీష్ రాజకీయంగా ఆర్థికపరంగా భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులు చేపట్ట అష్టశ్వర్య ఆరోగ్యాలతో ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌టియుసి జిల్లా అధికార ప్రతినిధి బాబయ్య, ఎగువపల్లి రామచంద్ర, ముంటిమడుగు, కొత్తపల్లి గంగాధర్, సాంబశివ, సింహాద్రి, అంజి, దాబా, సద్దాం హుస్సేన్, కృష్ణారెడ్డి వారి మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష పథకంతో ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ......



జగనన్న సురక్ష పథకం గురించి ప్రజలకు తెలుపుతున్న దృశ్యం

**అనంతపురం రూరల్, జూన్ 26 ప్రభాతవార్త:** జగనన్న సురక్ష పథకంతో ప్రభుత్వం అందిస్తున్న సేవలు ప్రజలకు మరింత చేరువ కావడం జరుగుతుందని ఎంపిపి వరలక్ష్మి ఈశ్వరయ్య,వైఎస్ ఎంపిపి చియ్యేడు కృష్ణారెడ్డి,మండల కన్వీనర్ గోవిందరెడ్డి,సర్పంచ్ ప్రశాంత్‌కుమార్,ఎంపిటిసి రాగే రేవతి పెద్దప్ప,అధికారులు వై.పుల్లయ్య, వెంకటస్వామి, తెలిపారు.జగనన్న సురక్ష కార్యమ్రంపై కందుకూరు సచివాలయంలో సర్పంచ్ ప్రశాంత్‌కుమార్ అధ్యక్షతన సోమవారం సచివాలయ కన్వీనర్లు,గృహా సారధుల,సచివాలయ సిబ్బంది,వలంటర్లీతో సమావేశం అధికారులు నిర్వహించి జగనన్న సురక్ష పథకం వలన ప్రజలకు కలిగే ప్రయోజనాలు గురించి వివరించారు. అనంతరం వారు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకుని జగనన్న సురక్ష పథకం వలన కలిగే ప్రయోజనాలను ప్రజలకు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి మంచి జరగాలన్న ఉద్యశ్యంతో సిఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఈ పథకంను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు.అర్హులైన ఏ ఒక్కరూ కూడా ఫలానా సేవలు,ఫలానా పథకం లబ్ది అందలేదనిచెప్పే అవకాశం ఉండకూడదని ప్రతి ఇంటికి వచ్చి మీ సమస్యలు తెలుసుకోవడం జరుగుతుందని ప్రజలకు తెలిపారు. ఈ పథకంతో ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మరింత చేరువ కావడం జరుగుతుందని కావున ఈ పథకం గురించి ప్రజలందరు తెలుసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి నరసింహారెడ్డి,జయచంద్రారెడ్డి,ఎంఎల్ఓ కేధార్‌నాత్‌రెడ్డి,ఉప సర్పంచ్ ఓబిలేసు,సచివాలయ కార్యదర్శి పరమేశ్వరరెడ్డి,విఆర్ఓ గోవిందనాయక్, సచివాలయ కన్వీనర్లు,గృహాసారధులు, సచివాలయ సిబ్బంది,వలంటర్లీ తదితరులు పాల్గొన్నారు.

## స్పందన ఫిర్యాదులకు నాణ్యమైన పరిష్కారం అందించండి

### - జిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి


ఫిర్యాదు దారుల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న జిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి

**పుట్టపర్తి, జూన్ 26, ప్రభాతవార్త :** స్పందన గ్రీవెన్స్ ద్వారా ప్రజలనుండి వచ్చే ఫిర్యాదులకు నాణ్యమైన పరిష్కారం అందించాలని శ్రీసత్యసాయి జిల్లా ఎస్పి ఎస్.వి. మాధవ రెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జిల్లానలుమూలల నుండి విచ్చేసిన ప్రజలనుండి ఎస్పి 61వినతులను స్వీకరించారు. ఎస్పిస్వయంగా ఫిర్యాదు దారుల సమస్యలను ఆలకించడంతో పాటు సంబంధిత పోలీస్ అధికారులకు ఫోన్ చేసి తక్షణ పరిష్కారం చూపాలి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్పితో పాటు అదనపు ఎస్పి ఎన్.విష్ణు, దిశ డిఎస్పి వరప్రసాద్, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నారి మృతి బాధాకరం


యశ్వంత్ తల్లిదండ్రులతో మాట్లాడుతునన ఎంఈఓ

**బత్తలపల్లి, జూన్ 26 ప్రభాతవార్త :** మండలంలోని గరిశనపల్లి గ్రామంలో ఆదివారం పాము కాటుతో ఒకటవ తరగతి విద్యార్థి యశ్వంత్ మృతి చెందడం బాధాకరమని


విద్యార్థులతో కలసి భోజనం చేస్తున్న ఎంఈఓ

ఎంఈఓ సధాకర్‌నాయక్ అన్నారు. ఆదివారం గ్రామానికి చెందిన చిన్నారి యశ్వంత్ పాముకాటుతో మృతిచెందిన సంగతి తెలిసిందే. విషయం తెలుసుకున్న ఎంఈఓ సోమవారం గ్రామంలోని చిన్నారి తల్లిదండ్రులు నరేష్, లక్ష్మిలను కలసి పరామర్శించారు. చిన్నారి మృతి వివరాలు అడిగి తెలుసుకున్నారు. యశ్వంత్ మృతి అత్యంత విచారకరమన్నారు. తల్లిదండ్రుల బాధను ఎవరూ తీర్చలేనిదన్నారు. యశ్వంత్‌న మృతి వివరాలను ఉన్నతాధికారులకు తెలియజేసి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. అనంతరం గరిశనపల్లి, ఉప్పర్లపల్లి పాఠశాలలను తనిఖీ చేసి, విద్యార్దుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మనబడి, నాడు నేడు పనులను పరిశీలించారు. మధ్యాహ్నభోజన పథకాన్ని పరిశీలించి, విద్యార్దుల తోకలసి భోజనంచేశారు. ప్రతిరోజూ విద్యార్దులకు రుచికరమైన, నాణ్యమైన భోజనం అందించాలని మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. ఈ తనిఖీలలో గరిశనపల్లి ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరయ్య, సిఆర్పీ రమణ, ఉపాధ్యాయులు వున్నారు.

## మత్తు పదార్దాలకు బానిసలు కావద్దు విలువైన జీవితాన్ని కోల్పోవద్దు


కాలనీలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

**బత్తలపల్లి, జూన్ 26 ప్రభాతవార్త :** ఎటువంటి వ్యక్తినైనా నిర్వీర్యం చేసే మత్తు పదార్దాల జోలికి ఎవ్వరూ వెళ్లవద్దని, విలువైన జీవితాన్ని కోల్పోవద్దని బత్తలపల్లి పోలీసులు మండల కేంద్రంలోని ఎస్సీ, ఎస్టీ కాలనీలో ప్రజలకు అవగాహన కల్పించారు. సోమవారం ఎస్ఐ శ్రీహర్ష ఆధ్వర్యంలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో వారి సూచనల మేరకు కాలనీలలో ప్రజలకు అవాహన కల్పించారు. ఈ సందర్భంగా మత్తుపదార్దాల వాడకం వలన కలిగే అనర్దాలను వివరించారు. మత్తుపదార్దాలను ముఖ్యంగా యువత వాడకూడదన్నారు. దీన్ని వాడడం వలన ఆర్దికంగా, మానశికంగా, శారీరకంగా ఎన్నో అనర్దాలు ఎదురవుతాయన్నారు. చివరకు తల్లిదండ్రులు పెట్టుకున్న కలలు కూడా దూరమవుతాయన్నారు. మత్తు ఒక వ్యసనమన్నారు. జీవితాలు బుగ్గిపాలు చేసే ఒక విషసంస్కృతి లాంటిదన్నారు. ఎవరూ మత్తుపపదార్దాల జోలికి వెళ్లవద్దన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పాత్రికేయునిపై ఫీల్డ్ అసిస్టెంట్ దాడి


దాడిలో గాయపడ్డ పాత్రికేయుడు మూర్తి

**బుక్కపట్నం రూరల్, జూన్ 26, ప్రభాతవార్త :** 99 టివి ఛానల్ రిపోర్టర్ మూర్తిపై బుక్కపట్నం మండలం మారాల గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ రామ్మోహన్ తన అనుచరులతో దాడి చేసిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు అందించిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. 99 టివి ఛానల్ రిపోర్టర్ మూర్తి తన భార్యను పుట్టింటి నుండి ద్విచక్రవాహనంలో పిలుచుకొని వస్తుండగా, మార్గమధ్యంలో బాలే నాయక్ తాండా కాలువ వద్ద కొంత మంది ఉపాధి కూలీలు ఏదో వాగ్వివాదం చేస్తున్నారని చెప్పి వారి సమస్యల తెలుసుకునేందుకు తన మెబైల్ ఫోన్‌లు ఫోటోలు తీశాడు. దీంతో ఫీల్డ్ అసిస్టెంట్ రామ్మోహన్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ తన అనుచరులతో మూర్తి, అతని భార్యపై దాడి చేయడం జరిగిందన్నారు. దీంతో మూర్తి భార్య స్పృహ కోల్పోగా ఆమె మెడలో ఉన్న నాలుగుతులాల బంగారు తాలిబొట్టు గొలుసును వారు అపహరించడం జరిగిందన్నారు. అంతేకాకుండా ఇక ఇక్కడే ఉంటే చంపుతామని బెదిరించినట్లు బాధితుడు వాపోయాడు. కాగా, ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు వచ్చిన పాత్రికేయుపై దాడి చేయడం పట్ల సర్వత్రా నిరసనలు వ్యక్తమౌతున్నాయి. సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్, అతని అనుచరులపై కఠినచర్యలు తీసుకొని ప్రజా స్వామ్యాన్ని కాపాడాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## ధ్వంసమైన ఇరిగేపల్లి కల్వర్టు ఇక అంతేనా..?!


ధ్వంసమైన కల్వర్టు దృశ్యం

**అగళి, జూన్ 26 ప్రభాతవార్త :** గత ఏడాది కురిసిన వర్షానికి ఇరిగేపల్లి కల్వర్టు ధ్వంసమై రాకపోకలు నిలిచిపోయాయి. అదే విధంగా రామాపురం, మధూడి కల్వర్టులు కూడా ధ్వంసమయ్యాయి కానీ అధికారులు, ప్రజా ప్రతినిధులు అక్కడ వాటిని మరమ్మత్తుచేయిస్తున్నారు. ఇరిగేపల్లి కల్వర్టును మాత్రం మరమ్మత్తు చేయించక అలాగే వదిలివేయడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పల్లెలకు రాకపోకలు స్థంభించాయి. ఇరిగేపల్లి కల్వర్టును కూడా మరమ్మత్తు చేస్తే.. రాకపోకలకు అనుకూలంగా ఉంటుందని ప్రజలు అంటున్నారు. కల్వర్టు ధ్వంసమైన కారణంగా రాకపోకలతోపాటు ఆ ప్రాంతంలో వ్యాపారం కూడా తగ్గిపోయాయయని, ప్రజల కష్టాలను దృష్టిలో ఉంచుకుని ఆ ధ్వంసమైన కల్వర్టును సత్వరమే మరమ్మతు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

## మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా యువత పోరాడాలి

### - డిఎస్పీ హుస్సేన్ పీరా, ఎస్పీ పిలుపు


ర్యాలీని ప్రారంభిస్తున్న డిఎస్పీ

**పెనుకొండ, జూన్ 26 ప్రభాతవార్త :** మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా యువత స్వచ్ఛందంగా పోరాటం చేయాలని


ర్యాలీలో పోలీసులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు

పెనుకొండ డిఎస్‌పి హుస్సేన్ పీరా పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీస్, సెబ్ అధికారుల ఆధ్వర్యంలో సోమవారం డివిజన్ కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డిఎస్పీ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. స్థానిక జూనియర్ కళాశాల నుంచి అంబేద్కర్ సర్కిల్, దర్గా సర్కిల్, కృష్ణదేవరాయ కూడలి, తెలుగుతల్లి సర్కిల్ మీదుగా కొనసాగింది. అంబేద్కర్ సర్కిల్ వద్ద మానవ హ్యారంగా ఏర్పడి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలంటూ డిఎస్‌పి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మాదక ద్రవ్యాలను పూర్తిగా తుది ముట్టించాలన్నారు. సమాజంలో ఇవి ఏ రూపంలో ఉండకూడదని వీటిని వాడటం వల్ల ఉజ్వల భవిష్యత్తును పాడు చేసుకోవడంతోపాటు ఆరోగ్య పరంగా, మానసికంగా నాశనమయ్యే అవకాశముందని ఆయన వివరించారు. ఎన్‌డిపిఎస్ కేసులను నమోదు చేయడంతోపాటు అరెస్టు చేస్తారన్నారు. కేసులను త్వరితగతిన ట్రయిల్స్ జరిగి శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామ న్నారు. పెడలర్స్, ట్రాన్స్‌పోర్టర్స్ సప్లయర్స్, కంజ్యూమర్స్‌పై పూర్తి నిఘా పెట్టామని ఆయన హెచ్చరించారు. మాదక ద్రవ్యాలకు ఆకర్షితులు కావద్దు. వీటికి ఎవరైనా అలవాటు పడి ఉంటే డి అడిక్షన్ సెంటర్‌లో చేర్చి పూర్వపు జీవితం పొందేలా కౌన్సిల్ ఇస్తారన్నారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండండి అని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో సీఐ కరుణాకర్, సెబ్ సిఐ సుబ్బారెడ్డి, ఎస్సై రమేష్‌బాబు, వెంకటరమణ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, జన జాగృతి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఆంజినేయులు, శశజకళ, విద్యార్థులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలతో జీవితాలు నాశనం


ప్రతిజ్ఞ చేస్తున్న పోలీసులు, విద్యార్థులు

**రామగిరి, జూన్ 26 ప్రభాతవార్త :** మాదక ద్రవ్యాలను వాడటం వల్ల అనేక శారీరక, మానసిక రుగ్మతలకు లోనై వారి జీవితాలే నాశనమవుతాయని సిఐ చిన్నగౌస్, ఎస్ఐ జనార్ధన్‌నాయుడులు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రమైన రామగిరిలో జూనియర్ కళాశాల, కెజిబివి, మోడల్ స్కూల్, అగ్రికల్చర్ కళాశాల విద్యార్థులతో కలిసి అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవంపై ర్యాలీ, మానవహ్యారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. గంజాయిలో ఉండే పెట్రా హైడ్రోకెనాయిడ్ అనే రసాయనం మెదడుపై తీవ్ర ప్రభావం చూపి ఏకాగ్రత, జ్ఞాపక శక్తిని దెబ్బతీస్తుందన్నారు. మత్తుకు అలవాటుపడిన వారు ఉన్నవి లేనట్లుగా భ్రమించడం, దాని వల్ల ప్రమాదాలు జరగడం, ఆత్మహత్య చేసుకోవాలన్న ఆలోచనకు తయారవుతారన్నారు. యువత మాదక ద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలని దీనిపై వాగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బస్సు చైతన్య యాత్రకు తరలివెళ్లిన టీడీపీ నాయకులు


బస్సు యాత్రకు బయలుదేరి వెళ్తున్న టీడీపీ నాయకులు

**రామగిరి, జూన్ 26 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ చేపట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథం బస్సు యాత్రకు రామగిరి మండలంలోని గ్రామగ్రామాన టీడీపీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక వాహనాలలో రాప్తాడుకు వెళ్లారు. రాప్తాడు నుంచి బస్సు యాత్ర వెంట వస్తూ సంఘీభావం తెలిపేందుకు తరలి వెళ్లారు. గ్రామాలలో టీడీపీ జిందాబాద్, పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ జిందాబాద్ అంటూ నినదిస్తూ తరలి వెళ్లారు. టీడీపీని గెలిపించుకోవడం, చంద్రబాబును ముఖ్యమంత్రిగా, పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్‌ను గెలిపించుకుంటామన్నారు.

## గ్యాస్ వాడకంపై అవగాహన సదస్సు..

### - పెద్ద ఎత్తున హాజరైన మహిళలు



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న హెచ్‌పి గ్యాస్ గ్రామీణ మిత్రక్ ప్రొప్రైటర్ డిసి లోకేష్

**సోమందేవపల్లి, జూన్ 26 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ఎన్టీఆర్ సర్కిల్‌లో సోమవారం మధ్యాహ్నం జరిగిన గ్యాస్ వాడకం, వినియోగం దస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గృహిణిలు తమ ఇళ్లలో గ్యాస్ వాడకాన్ని ఎలాచేపట్టాలో వివరించారు. హెచ్‌పి గ్యాస్ గ్రామీణ మిత్రక్‌ప్రొప్రైటర్ డిసిలోకేష్, మేనేజింగ్ డైరెక్టర్ గంగాధర్‌లు మాట్లాడుతూ.. గ్యాస్ సిలెండర్ బుక్ చేసినప్పటి నుంచి ఇంటికి తీసుకుని వచ్చి దానిని అమర్చుకుని ఏవిధంగా గ్యాస్‌ను వాడుకోవాలో కూలంకుశంగా వివరించారు. ముఖ్యంగా గ్యాస్ లీకైన సందర్భాలలో ఇళ్లలో విద్యుత్‌బల్బులు వేయడం, అర్పడంవంటివి చేయరాదన్నారు. గ్యాస్‌సిలెండర్‌బరువులో హెచ్చు తగ్గులు ఉన్నా డీలర్‌కు వెనక్కు ఇవ్వాలన్నారు. ఆకస్మాత్తుగా ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లి వచ్చిన సందర్భాలలో ఇంటి తలుపులు తెరిచిన తక్షణం విద్యుత్ బల్బులు వేయకుండా, గ్యాస్ వాసన వస్తుందో లేదో చూసి వస్తే కిటికీలు తలుపులు తెరిచి పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి డిసిఅశోక్, ఉపసర్పంచు వేణు, పెద్దఎత్తున మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

## షేక్షానుపల్లి తండాలో తాగునీటి సమస్యలను పరిష్కరించండి

### -ఎంపీడీఓ పి.చంద్రమౌళికు విన్నవించిన గ్రామస్థులు


ఎంపీడీఓ కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, జూన్ 26 ప్రభాతవార్త :** మండల పరిధిలోని షేక్షానుపల్లి తండా గ్రామంలో తాగునీటి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.చంద్రమౌళికు సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామస్థులు సుంకేనాయక్, రమేష్ నాయక్, విజయ్‌కుమార్ తదితరులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో గత 20 రోజులుగా నీటి సరఫరా జరుగడంలేదని దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గత వారం స్పందన కార్యక్రమంలో అర్జీ ఇచ్చినా నేటికీ సమస్య పరిష్కారం కాలేదని వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## కలెక్టర్ చేతుల మీదుగా యువ ఉత్సవ 2023 పోస్టర్లు విడుదల


జిల్లా కలెక్టర్‌చేతుల మీదుగా పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

**పుట్టపర్తి రూరల్, జూన్ 26, ప్రభాత వార్త :** నెహ్రు యువకేంద్ర, యువజన వ్యవహారాలు, క్రీడా శాఖ భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో సంయుక్తంగా ఈ నెల 27న నిర్వహించనున్న యువ ఉత్సవ 2023 కార్యక్రమ పోస్టర్లను శ్రీసత్యసాయిజిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు చేతుల మీదుగా సోమవారం విడుదల చేశారు. 27వ సంస్కృతి స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆడిటోరియంలో ఈ వేడుకలు నిర్వహించడంజరుగుతుందని తెలియజేశారు. యువత ఉపన్యాస, పెంటింగ్, సాంస్కృతిక, మొబైల్ పోటోగ్రఫీ పోటీల్లో తమ ప్రతిభ కనబరచడానికి ఈ కార్యక్రమం గొప్ప అవకాశమని కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, ఎన్.వై.కె.ప్రొగ్రామ్ ఇంచార్జ్ శ్రీనివాస్, జిల్లా యువఅధికారి బిసాటి భరత్, పతంజలి యోగ గురువు మహేష్‌బాబు, డి.ఆర్.డి.ఎ ప్రాజెక్టు డైరెక్టర్ నరసయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం- ఎస్ఐ


డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమంలో ఎస్ఐ మాట్లాడుతున్న దృశ్యం

**సోమందేపల్లి, జూన్ 26 ప్రభాతవార్త :** దేశంలో, రాష్ట్రంలో, మండలాల్లో యువతను పక్కదారి పట్టిస్తున్న డ్రగ్స్ మహమ్మారి నుంచి వారిని మేల్కొలిపి డ్రగ్స్ రహిత సమాజంగా తీర్చి దిద్దేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని ఎస్ఐ విజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి పాఠశాల విద్యార్థులతో డ్రగ్స్‌పై అవగాహన ర్యాలీని నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ సర్కిల్‌లో మానవ హారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐతోపాటు జడ్పిటిసి డిసి అశోక్, ఉపసర్పంచు వేణులు మాట్లాడుతూ.. ఇటీవల డ్రగ్స్ వినియోగం యువతలో ఎక్కువైందన్నారు. ఆ మత్తు మహమ్మారి భారి నుంచి నేటి యువత మేల్కొనాలన్నారు. డ్రగ్స్‌ను వినియోగిస్తే ఆరు నెలల నుంచి సంవత్సరం జైలు శిక్ష, డ్రగ్స్‌ను అమ్మితే 10 నుంచి 20 సంవత్సరాలు, డ్రగ్స్ సంబంధిత నేరాలను ప్రోత్సహిస్తే 10 నుంచి 20 సంవత్సరాల జైలు శిక్ష తప్పదన్నారు. సమాజంలో అందరూ డ్రగ్స్ వినియోగం పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండి సమాజాభివృద్ధికి వాటి వినియోగాన్ని, నిర్మూలిచాల్సిన అవసరంను వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులతోపాటు పోలీసులతోపాటు ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా



కలెక్టరేట్ ఎదుట ధర్నాచేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

**శ్రీసత్యసాయి జిల్లా (వైద్యం), జూన్ 26, ప్రభాతవార్త** ప్రభుత్వ రంగ విద్యా సంస్థల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షులు నాగార్జున, కార్యదర్శి బాబావలిల ఆధ్వర్యంలో ధార్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందించాలని, ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని, పెండింగ్‌లో ఉన్న నాడు నేడు పనులకు నిధులు కేటాయించి త్వరగా పూర్తి చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో జగనన్న విద్యాకానుక కిట్లను ప్రతి విద్యార్థికి అందించాలని, సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు మౌళిక సదుపాయాలు, నాణ్యమైన భోజనాన్ని మెనూ ప్రకారం పాటించాలని, బుక్కపట్నంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు పక్కాభవనం ఏర్పాటుచే సి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని ప్రధాన మైన డిమాండ్లతో వినతిపత్రం అందించినట్లు వారు తెలిపారు. అందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ సమస్యను సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబ్జాన్, జిల్లా సహాయకార్యదర్శులు పవన్, హర్షకుమార్, దాము, నిరంజన్, ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

## మిగిలిన సీట్లకు 30న పరీక్ష

**అగళి, జూన్ 26 ప్రభాతవార్త :** అగళి ఆదర్శ పాఠశాలలో 7, 8, 9 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం ఈ నెల 30న ఉదయం 11 గంటలకు అడ్మిషన్ కోసం పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ చక్రధర్ తెలిపారు. పరీక్ష, రిజల్ట్ విడుదల అనంతరం రోస్టర్ పద్దతిన సీట్లను భర్తీ చేస్తామన్నారు.

## విద్యుత్ చార్జీలు తగ్గించాలని 30న ఆందోళనలు

### -సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కేశవరెడ్డి

**ఉరవకొండ, జూన్ 26 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలకు వ్యతిరేఖంగా ఈనెల 30వ తేదీని విద్యుత్ సబ్ స్టేషన్లవద్ద నిర్వహిస్తున్న ఆందోళన కార్యక్రమాల్లో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కేశవరెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని ఐదుకల్లు సదాశివన్ భవనంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన పార్టీ తాలుకా కార్యదర్శి మల్లికార్జున సహాయ కార్యదర్శి మనోహర్ తదితరులతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా కేశవరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఫిక్స్‌డ్ చార్జీలు, ట్రూ ఆప్ చార్జీలు, కస్టమర్ చార్జీల పేరుతో విద్యుత్ వినియోగదారులపై దాదాపు 50వేల కోట్ల రూపాయల భారం మోపుతోందన్నారు. 2014 నుండి 2019 వరకు అదనపు ట్రూ ఆప్ చార్జీ పేరుతో ఇప్పుడు వసూళు చేయడం దారుణమన్నారు. దీనివల్ల గతంలో అద్దెకున్నవారు చెల్లించాల్సి వస్తుందన్నారు. పాలకులు కార్పొరేట్ సంస్థలతో కుమ్మక్కై రెండు రూపాయలకు కొనవలసిన విద్యుత్‌ను 10 నుంచి 12 రూపాయలకు యూనిట్ మేర కొనగోలు చేస్తున్నారని ఆరోపించారు. ఇటీవల హిందూజా కంపెనీకు 1200 కోట్ల రూపాయలు అదనపు చార్జీలు పేరుతో ప్రభుత్వం చెల్లించిందన్నారు. స్మార్ట్ మీటర్ల పేరుతో విద్యుత్ రంగాన్ని మొత్తం అదానీకు అప్పగిస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం శిరిడిసాయి ఎలక్ట్రికల్స్‌కు స్మార్ట్ మీటర్ల టెండర్లు అప్పగించడంతో దాదాపు 17వేల కోట్ల రూపాయలు అదనంగా ప్రజలపై భారం పడనుందన్నారు. 10వేల రూపాయలకు కొనవలసిన స్మార్ట్ మీటర్‌ను 37వేల రూపాయలకు ప్రభుత్వం కొనగోలు చేసిందని విమర్శించారు. ఈ సమావేశంలో సీపీఐ ఉరవకొండ, వజ్రకరూరు మండల కార్యదర్శులు మల్లికార్జున, సుల్తాన్, నాయకులు వన్నూరుస్వామి, వెంకటేష్, అశోక్, కరుణాకర్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాలు వేగవంతం చేయండి


చైర్‌పర్సన్ వన్నూర్‌బీ

**గుత్తి, జూన్ 26 ప్రభాతవార్త :** గుత్తి మున్సిపల్ పరిధిలో లబ్దిదారులు గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలని మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేమతాబాద్ లేఅవుట్, తాడిపత్రిరోడ్డు, లచ్చానుపల్లి, చెట్నేపల్లి లేఅవుట్లలో స్థలాలు పొందిన లబ్దిదారులకు ప్రభుత్వం సిమెంట్, ఇసుక అందిస్తుందన్నారు. అవసరమైన వారికి మెప్మా ద్వారా 30 వేల రూపాయల వరకు రుణసాయం అందచేస్తామన్నారు. ఈ అవకాశాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసుకుని గృహ నిర్మాణాలు పూర్తి చేయాలని ఆమె పేర్కొన్నారు.

## మైనర్ బాలికపై అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి

### -గురుకులం ముందు ధర్నాలో ఏఐఎస్ఎఫ్, టీఎన్ఎస్ఎఫ్, టీడీపీ, సీపీఐ, ఎంఆర్‌పీఎస్ డిమాండ్ -తక్షణం చర్యలు తీసుకోవాలని ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఐఎస్ సెక్రెటరీ పావనమూర్తికు వినతి


డా॥బి.ఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకులం ముందు ధర్నా చేస్తున్న దృశ్యం

**ఉరవకొండ, జూన్ 26 ప్రభాత వార్త :** 13 ఏళ్ల దళిత మైనర్ బాలికపై అత్యాచారానికి ఒడిగట్టిన, అందుకు సహకరించిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఉదయం పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీలోగల డా॥బి.ఆర్అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ముందు ఏఐఎస్ఎఫ్, టీఎన్ఎస్ఎఫ్, టీడీపీ, సీపీఐ, ఎంఆర్‌పీఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. గురుకులం లోపల ప్రధాన ద్వారం ముందు బైటాయించి అధికారులు, ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయా సంఘాలు, పార్టీల నాయకులు నాయకులు మాట్లాడుతూ గురుకులంలో చదువుకొంటున్న బాలికలకు రక్షణ లేకుండా పోవడం, మైనర్ బాలికపై అత్యాచారం జరుగడం దారుణమైన విషయమని దీన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాల్సిన అవసరం ఉందన్నారు. విచారణ నిష్పక్షపాతంగా జరిపి బాధ్యులందరిపై చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని మరోమారు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. బాధిత బాలిక భవిష్యత్తుకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఆందోళన సమయంలో గురుకులంలో ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఐఎస్ సెక్రెటరీ పావనమూర్తి విచారణ చేస్తుండగా ఆయన్ను కలిసి వినతిపత్రం అందజేశారు. బాధ్యులందరికీ శిక్ష పడకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు చిరంజీవి, అశోక్, అరుణ్, కరుణాకర్, లోకేష్, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు సుధాకర్, ప్యారం భరత్, టీడీపీ నాయకులు రేగటి నాగరాజు, విజయభాస్కర్, మోపిడి గోవిందు, చాబాల ఎర్రిస్వామి, సుంకన్న, వరప్రసాద్, రాజేష్, ఈడిగ వేణు, సీపీఐ నాయకులు కేశవరెడ్డి, మల్లికార్జున, మనోహర్, మల్లికార్జున, సుల్తాన్, ఎంఆర్‌పీఎస్ నాయకులు అక్కులప్ప, రాజు, రవి, చెన్నప్ప, రామాంజినేయులు, సురేష్, వెంకటేష్, మల్లప్ప, రమేష్‌బాబు, ప్రభాకర్, దివాకర్, తదితరులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా రూరల్ సీఐ బి.శేఖర్, ఎస్ఐ టి.పి.వెంకటస్వామి సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

## సెప్టెంబర్ 15లోగా నిర్మాణాలన్నీ పూర్తి కావాలి

### -అవగాహన సమావేశంలో పంచాయతీరాజ్ ఎస్ఈ వై.భాగ్యలక్ష్మి


సమావేశంలో మాట్లాడుతున్న పంచాయతీరాజ్ ఎస్ఈ వై.భాగ్యరాజ్

**ఉరవకొండ, జూన్ 26 ప్రభాత వార్త :** సెప్టెంబర్ 15లోగా గ్రామ, వార్డు సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ హెల్త్ క్లీనిక్‌ల నిర్మాణం పూర్తి కావాలని పంచాయతీరాజ్ సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్ఈ) వై.భాగ్యరాజ్ సూచించారు. పట్టణంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఉరవకొండ నియోజకవర్గంలోని 5 మండలాలకు చెందిన పంచాయతీరాజ్ ఇంజనీర్లు, సచివాలయాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, నిర్మాణ కాంట్రాక్టర్లు (వెండర్లకు) బిల్లుల చెల్లింపులు, నిర్మాణాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయనతోపాటు పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.రవి, డీఈఈ అరుణ్‌కుమార్, ఎంపీడీఓ పి.చంద్రమౌళి, ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా పీఆర్ ఎస్ఈ వై.భాగ్యరాజ్ మాట్లాడుతూ ఇప్పటివరకు జరిగిన పనులకు సంబంధించి కాంట్రాక్టర్లకు పెండింగ్ లేకుండా బిల్లులన్నీ పూర్తీ చెల్లించడం జరిగింది కాబట్టి పెండింగ్ పనులు పూర్తి చేయాలని వాటిని సంబంధించిన బిల్లులు కూడా వెంటనే చెల్లించడం జరుగుతుందన్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తమ సచివాలయాల పరిధిలో జరిగే నిర్మాణాలను ఎప్పటికప్పుడు పరిశీలించి ప్రతి శుక్రవారం క్యాప్చరింగ్ చేయాలని సూచించారు. పనులు చేసినా బిల్లులు రావు అన్న ఆందోళన, భయాన్ని కాంట్రాక్టర్లు విడనాడాలని, అలసత్వం విడనాడి ఇంజనీరింగ్ సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, ఎంపీడీఓ పి.చంద్రమౌళి మాట్లాడుతూ నిర్దేశించిన గడువులోగా నిర్మాణాలన్నీ తప్పక పూర్తి కావాల్సిందేనని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ, బెలుగుప్ప, కూడేరు మండలాల పంచాయతీ ఇంజనీర్లు మధుసూదన్‌రావు, సుధాకర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ పార్టీ బలోపేతమే నాలక్ష్యం

### - నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు పార్థసారథీ రెడ్డి


సన్మానం చేస్తున్న టీడీపీ నాయకులు

**అమరాపురం, జూన్ 26, ప్రభాత వార్త:** మడకశిర నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ బలోపేతమే నా లక్ష్యం అని మడకశిర నియోజకవర్గ టీడీపీ పరిశీలకుడు పులివెందల పార్థసారథీరెడ్డి తెలిపారు. అమరాపురం మండలం తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో మాజీ జడ్పిటిసి నరసింహమూర్తి ఇంటి ఆవరణంలో సమావేశం అయ్యారు. ఇందులో కన్వీనర్ గణేష్, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి గౌడనకుంట జయరామ్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జయకుమార్, తెలుగు యువత ఉపాధ్యక్షులు రఘు, బీసీ సాధికారిక సభ్యులు మంజునాథ్ పాల్గొన్నారు. ప్రస్తుతం పార్టీ స్థితిగతులపై నాయకుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. మడకశిర నియోజకవర్గంలో ప్రస్తుత తెలుగుదేశం పార్టీ పరిస్థితులను అదినేత చంద్రబాబు దృష్టికి తీసుకెల్లడం జరిగిందన్నారు. పార్టీకి ద్రోహంచేసే వ్యక్తులు ఏంతటి వారైనా ఉపేక్షించడం లేదన్నారు. మడకశిర నియోజకవర్గంలో జిల్లా స్థాయి ఎన్టీర్ శతజయంతీ వేడుకలు రాష్ట్ర స్థాయిలోనే మంచి పేరు తీసుకురావడానికి టీడీపీ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి కృషి ద్వారా నీరుపన అయ్యిందన్నారు. గుండుమల తిప్పేస్వామి నాయకత్వంలో అదినేత చంద్రబాబు ఆదేశాలకు అనుగునంగా రాబోవు ఎన్నికల్లో టీడీపీ జెండా ఎగురవేస్తామన్నారు. అనంతరం హెమావతిలో సిద్దేశ్వర స్వామికి విషేస పూజలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కుమార్ స్వామి, బసవనపల్లి పరమేష్, మైనార్టీ నాయకుల దాదాపీర్, క్లస్టర్ ఇంచార్జ్ రవి, మాజి సర్పంచ్ హనుమంతరాయ, శెకునప్ప, పట్టణ అధ్యక్షులు నాగరాజు, కాంతరాజు, హనుమంతరాయ, తిప్పేస్వామి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చెన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం


ర్యాలీ చేస్తున్న దృశ్యం

**గుత్తి, జూన్ 26 ప్రభాతవార్త :** పట్టణంలో సోమవారం ప్రభుత్వ వైద్యశాల, హ్యాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి నుండి ఎన్‌టిఆర్ సర్కిల్ మీదుగా గాంధీచౌర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల శారీరక, మానసిక అనారోగ్యంతో పాటు కుటుంబాలు వీధినపడతాయన్నారు. అదేవిధంగా వాటి వినియోగం పట్ల జరిగే నష్టాల గురించి వారు వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ విష్ణుమూర్తి, ఎస్ఐ రామకృష్ణారెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ రమణ, మేనేజర్ రమేష్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

05ATP26_05ATP26.qxd 27-06-2023 AM 12:05 Page 1



## డ్రగ్స్‌తో యువత భవితకు ముప్పు - సెబ్ సిఐ సైదులు

ఓబుళదేవరచెరువు, జూన్ 26, ప్రభాతవార్త : తాత్కాలిక ఆనందాలకు చాలా మంది విద్యార్థులు, యువత డ్రగ్స్‌కు అలవాటు పడితే ఉజ్వల భవిష్యత్తుకు ముప్పు కలిగే ప్రమాదం ఉందని సెబ్ ఇన్‌స్పెక్టర్ సైదులు విద్యార్థులకు తెలియచేశారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సోమవారం మండల కేంద్రంలో ఎస్సై గోపి, సెబ్ ఎస్సై శ్రీధర్‌లు, విద్యార్థులతో కలిసి ప్రధాన రహదారిపై ర్యాలి నిర్వహించారు. మత్తుతో జీవితాన్ని చిత్తు చేసుకోకండి... అంటూ నినాదాలు చేశారు. ఎస్‌బిఐ వద్ద మానవహారంగా ఏర్పడ్డారు. స్థానిక ఫక్రుద్దీన్ విజ్ఞాన్ కళాశాలలో డ్రగ్స్ వల్ల జరిగే దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కొకైన్, హెరాయిన్, గంజాయి, కొడెక్స్, నల్లమందుల లాంటి డ్రగ్స్ వ్యసనాలతో యువత భవిష్యత్తును నిర్వీర్యం చేస్తున్నాయన్నారు. మత్తుగా గమ్మత్తుగా మనిషిని చిత్తుచేసే ఈ అలవాట్లు పార్టీల్లోనో, ఫ్రెండ్స్ ప్రోద్బలవల్ల, పనివత్తడి వల్ల ఈ అలవాట్లు సరదాగా ప్రారంభమై ఆ తరువాత వ్యవసనాలుగా మారి బానిసలుగా మార్చుతున్నాయన్నారు. డ్రగ్స్ మెదడులోని హార్మోన్‌లను ప్రేరేపితం చేస్తూ మనిషి బానిసగా మార్చుకుంటాయన్నారు. మాదకద్రవ్యాలకు బానిసైన వారిలో ఆకలి తగ్గిపోవడం, వనుకురావడం, బిపి తగ్గిపో వడం, బరువు తగ్గటం వంటి సమస్యలు ఉత్పన్నమవుతాయన్నారు. ఏకాగ్రత, ఆందోళన, చికాకు, జ్ఞాపకశక్తి తగ్గిపోవడంతో పాటు ఆత్మహత్యలకు సైతం చేసుకున్న సందర్భాలు అనేకంగా ఉన్నాయన్నారు. అంతే కాకుండా క్యాన్సర్ సంబంధిత వ్యాధులు వస్తాయన్నారు. విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణతో నడచుకుని మత్తుపదార్థలకు దూరంగా ఉండి భవిష్య త్తును బంగారు బాటగా మార్చుకోవాలని వారు సూచించారు. ఈ సమావేశం లో కళాశాల కరస్పాండెంట్ ఫక్రుద్దీన్, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ర్యాలి నిర్వహిస్తున్న పోలీసులు, విద్యార్థులు

## లింబో స్కేటింగ్ వరల్డ్ రికార్డుపై బూజిరెడ్డి అవినాష్‌రెడ్డి పట్టు
### - కార్యక్రమానికి చీఫ్ గెస్ట్‌గా ఐపిఎస్ ఆర్ఎన్ అమ్మిరెడ్డి

తాడిపత్రిఅర్బన్, జూన్ 26 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలో సోమవారం జరిగిన లింబో స్కేటింగ్ వరల్డ్ రికార్డు సాధించడం కోసం బూజిరెడ్డి అవినాష్‌రెడ్డి అధిగమించాడు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా ఐపిఎస్ ఆర్ఎన్ అమ్మిరెడ్డి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ చరిత్ర పటంలో తాడిపత్రి పట్టణం నిలిచిపోతుందని బాలుడు బూజిరెడ్డి అవినాష్‌రెడ్డి విన్యాసాలు అద్భుతంగా వున్నాయని భవిష్యత్తులో బాలుడు ఉన్నత స్థానానికి వెళతాడని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్ర మానికి పోలీసు బందోబస్తు నిర్వహించిన డిఎస్‌పి గంగయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. తాడిపత్రి అంటే అన్ని విషయాల్లో ముందుంటుందని తెలపడానికి ఇది ఒక నిదర్శనమని తెలిపారు. బాలునికి విద్యాబోధన నేర్పిన గురువుకు ధన్యవాదాలు తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులని బాలుని తల్లిదం డ్రులను కొనియాడారు. ఈ బాలుడు వరల్డ్ రికార్డు సాధిస్తే తాడిపత్రి పట్టణానికే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కూడా గుర్తింపు వస్తుందని ఆయన పేర్కొన్నారు. పలువురు ఐపిఎస్‌ను ఘనంగా సత్కరించారు.



విద్యార్థిని అభినందిస్తున్న పోలీసులు



స్కేటింగ్ ఆడుతున్న విద్యార్థి

## మాదకద్రవ్యాలు కలిగి ఉన్నా, రవాణా చేసినా నేరం

అనంతపురం ఓల్డ్‌టౌన్, జూన్ 26 ప్రభాతవార్త

మాదకద్రవ్యాలు కలిగి వున్నా, రవాణా చేసినా నేరమని, నేరతీవ్రతను బట్టి సంవత్సరం నుండి యావజ్జీవ కారాగారశిక్ష విధించే అవకాశం వుందని జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి గరికపాటి దీనాబాబు పేర్కొన్నారు. సోమవారం ప్రపంచ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీవిజయనగర న్యాయకళాశాల న్యాయ సేవా అధికార సంస్థ సంయుక్తంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తి మాట్లాడారు. కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డాక్టర్ రాఘవేంద్రచార్ అధ్యక్షత వహించారు. పెద్దనగరాల నుండి అనంతపురం వంటి నగరాల వరకు మాదకద్రవ్యాల వినియోగం విస్తృతంగా జరుగుతోందని వార్త కథనాలు తేటతెల్లం చేస్తున్నాయన్నారు. యువతను నిర్వీర్యం చేసే మాదకద్రవ్యాల నుండి దూరంగా వుండాలని సూచించారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులు ఏ.రామిరెడ్డి మాట్లాడుతూ మాదకద్రవ్యాలతో పాటు ఆరోగ్యానికి హాని కలిగించే వాటికి కూడా దూరంగా వుండాలన్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ సలహాదారు జ్వాలాపురం శ్రీకాంత్ మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాల కారణంగా చెడు సవాసాల నుండి దూరంగా వుండడానికి దోహదపడుతుందన్నారు. లా నేస్తం పథకం కింద యువ న్యాయవాదులకు ప్రభుత్వం ఇస్తున్న ఆర్థిక సదుపాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని పుట్టపర్తి సత్య సాయి విద్యాసంస్థల ఆచా ర్యులు దీపక్‌ఆనంద్, మధ్య వర్తిత్వ కేంద్రం సభ్యుడు హరికృష్ణ పేర్కొన్నారు. న్యాయ విద్యార్థిని మహిమ మాదకద్రవ్యాల బారిన పడకుండా యువత తీసుకోవాల్సిన జా గ్రత్త లను వివరించారు. అదేవిధంగా ప్రవీణ్ ఆలపించిన సందేశాత్మక గీతం అందరిని ఆకట్టుకుంది. ఈ కార్య క్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మహేష్, అధ్యాప కులు కోటేశ్వరరావు, శివశంకర్ రెడ్డి, సోని, పివి నిర్మలాదేవి, ఆర్.కల్పన, నాగరాజు, ఐర్యర్య భారతీ, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిఎల్ఎస్ఎ కార్యదర్శి గరికపాటి దీనాబాబు

## పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్‌మేళా

తాడిపత్రిరూరల్, జూన్ 26 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ శివారులోని ఆటోనగర్ సమీపంలో వున్న ప్రభుత్వ పాలి టెక్నిక్ కళాశాలలో సోమవారం కియా కార్ల పరిశ్రమకు చెందిన అనుబంధ సంస్థ అయిన కెఎస్‌హెచ్ ఆటోమోటివ్స్ వారు జాబ్‌మేళా నిర్వహి ంచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ శైలంద్రకుమార్ తెలిపారు. ఇందులో భాగంగా విద్యార్థు లకు వ్రాతపరీక్ష, మౌఖిక పరీక్ష నిర్వ హించారు. మూల్యాంకణం అనంతరం పరీక్షలో అద్భుత ప్రతిభ కనబరిచిన 40 మంది విద్యార్థులను కెఎస్‌హెచ్‌లో ట్రైనీ ఇంజనీర్లుగా ఎంపిక చేయడం జరిగిందనా న్నరు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ఉద్యోగంలో చేరి తమ నైపుణ్యాలను మరింత మెరుగు పర్చుకోవాలని ప్లేస్‌మెంట్ ఆఫీసర్ సునీల్ కుమార్ విద్యార్థులకు సూచించారు. పాలిటెక్నిక్ పూర్తయిన వెంటనే ఉద్యోగ అవకాశం పొందిన విద్యార్థులను శాఖాధిపతులు కార్తికేయశర్మ, మద్దయ్యలు అభినందించారు. అదేవిధంగా అనంతపురం పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన జాబ్‌మేళాలో తాడిపత్రి సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థి పవన్‌కుమార్ ప్రముఖ నిర్మాణ సంస్థ ఎల్అండ్‌టిలో చేరేందుకు నియామక ఉత్తర్వులు అందాయని సివిల్ ఇంజనీరింగ్ శాఖాధిపతి వీరాస్వామి తెలిపారు.



జాబ్‌మేళాలో ఎంపికైన వారితో కళాశాల అధ్యాపకులు

## స్పందనలో ఒక వినతి



స్పందనలో పాల్గొన్న అధికారులు

యల్లనూరు, జూన్ 12 ప్రభాతవార్త

జిల్లా అధికారుల ఆదేశాల మేంరకు మండల కేంద్రంలోని తహశీ ల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమ ంలో భూమి ఆన్‌లైన్ కోసం ఒక వినతి వచ్చినట్లు తహశీల్దార్ సుమతి తెలిపారు. ఈ కార్యక్రమా నికి డిప్యూటి తహశీల్దార్ శ్వేత, సీనియర్ అసిస్టెంట్ వాసు దేవరావు, సూపరింటెండెంట్ రామచంద్రారెడ్డి, ఎంఇఒ చంద్రశేఖర్, మండల జెఇ నరేంద్ర, ఐకెపి ఎపిఎం ముత్యాలప్ప, హౌసింగ్ ఎఇ సుప్రజ, హెల్త్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి, ఐడిఎఫ్‌సి సూపర్‌వైజర్ రాధామణి, తదితరులు పాల్గొన్నారు.

## యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి
### - సిఐ సూర్యనారాయణ

కదిరి, జూన్ 26 ప్రభాతవార్త

యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని రూరల్ అప్‌గ్రేడ్ సిఐ సూర్యనారాయణ తెలిపారు. దళిత చైతన్య సమితి నాయకుడు బాలాజీ ఆధ్వర్యంలో ప్రపంచ మాధక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవంలో భాగంగా పట్టణం లోని యుపిఐ, యుపిఎస్ స్టేషన్‌లో గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా దూరంగా ఉండాలని సూచించారు. వాటి వల్ల కలిగే అనర్థాలు భవిష్యత్తు అంధకారం అవుతుందని తెలిపారు. తల్లిదండ్రులు, విద్యార్థుల పట్ల పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండి మత్తు పదార్థాలకు దూరంగా ఉండే విధంగా ప్రత్యేకమైన చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ బాబ్‌జాన్, సిపిఐ నాయకులు రాజేష్, ఎఐఎస్ఎఫ్ నాయకులు ఉపేంద్ర, బాలకృష్ణ, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.



గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న రూరల్ అప్‌గ్రేడ్ సిఐ సూర్యనారాయణ

## యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి.
### - ఎస్సై రాంభూపాల్ యాదవ్



డ్రగ్స్‌పై ర్యాలీ నిర్వహిస్తున్న ఎస్సై రాంభూపాల్‌యాదవ్

తనకల్లు, జూన్ 26, ప్రభాతవార్త:

ప్రపంచ మాదకద్రవ్యాల వ్యతిరేఖ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో కళాశాల విద్యార్థులతో పోలీస్ స్టేషన్ నుండి అంబెద్కర్ సర్కిల్, ప్రభుత్వ ఆసుపత్రి వరకు ఎస్సై ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎస్సై రాంభూపాల్‌యాదవ్ మాట్లాడుతూ విధ్యార్థులు మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా చైతన్యం తీసుకురావాలని, అదేవింధంగా మాదకద్రవ్యాలు సరఫరా చేసేవారు ముఖ్యంగా యువతను, విద్యార్థులను టార్కెట్ చేసి వారి నుండి బంగారు భవిష్యత్తును నాశనం చేసు న్నారని వాటికి దూరంగా ఉండాలని వారి తల్లిదండ్రులు కూడా విద్యార్థులు యువత డ్రగ్స్‌కు అలవాటు పడకుండా చూసూకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై నరసింహులు, హెడ్ కానిస్టేబుల్ ధనుంజయ, నాగరాజు, వెంకటేష్ నాయక్, నారాయణసా ్వమి, వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## 35 మంది రౌడీషీటర్లు బైండోవర్

యల్లనూరు, జూన్ 12 ప్రభాతవార్త

మండలంలో వివిధ కేసుల్లో వున్న 35 మంది రౌడీషీటర్లను సోమవారం పోలీసుస్టేషన్‌కు పిలిపించి బైండోవర్ చేసినట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాల్లో చిన్న చిన్న సమస్యలకు గొడవలు పడకుండా ప్రశాంతంగా వుండాలన్నారు. అలా కాకుండా గొడవలు, అల్లర్లు సృష్టించిన వారిపై మం డల బహిష్కరణ కానీ పిడియాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.



రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న ఎస్ఐ

## జూలై I నుండి సచివాలయం వద్ద ప్రత్యేక క్యాంపులు

యల్లనూరు, జూన్ 12 ప్రభాతవార్త

వైఎస్ఆర్ ప్రభుత్వం జూలై 1 నుండి గ్రామ, వార్డు సచివాలయాల వద్ద ప్రత్యేక క్యాంపులు నిర్వహించనున్నట్లు తహశీల్దార్ సుమతి, ఎంపిడిఒ వీర్రాజులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేయనున్న ఈ క్యాంప్‌లో 11 రకాల సేవలు ధృవీకరణపత్రాలు జారీ చేయాలని నిర్ణయించిందన్నారు. ఈ క్యాంపులో ఎలాంటి ఫీజులు వసూలు చేయకుండా అర్హులకు సర్టిఫికెట్లను అందచేయనున్నట్లు ప్రభుత్వం తెలిపిందన్నారు. జగనన్నకు చెబుదాంకు అనుబంధంగా సమస్యల పరిష్కారం కొరకు నాలుగు వారాల పాటు ఈ క్యాంపులు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

## ప్రత్యేక పుష్పాలంకరణలో శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి

తాడిపత్రిఅర్బన్, జూన్ 26 ప్రభాతవార్త

పట్టణంలోని పురాతన శ్రీబుగ్గరామలి ంగేశ్వ రస్వామి సోమవారం ప్రత్యేక అలంకరణ లో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం స్వామి వారికి అర్చకులు చంద్రశేఖర్‌శర్మ, రామకృ ష్ణశర్మ, నందుస్వామిలు పంచామృతాబి షేకాలు నిర్వహించి స్వామివారిని వివిధ రకాల పుష్పాల తో ప్రత్యేక ంగా అలంకరించారు. శ్రీరాజరాజేశ్వ రిదేవి అమ్మవారికి మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధర్ శర్మలు కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారిని ప్రత్యేక పూలతో అలంకరించారు. అదేవిధంగా శ్రీసీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామికి, నవగ్రహాలకు శంకరయ్యశర్మ, గిరిశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.



శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామిని ప్రత్యేకంగా అలంకరించిన దృశ్యం

## మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా యువత పోరాడాలి
### - కదిరి డిఎస్పీ శ్రీలత



పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న డిఎస్పీ, తదితరులు

కదిరి, జూన్ 26 ప్రభాతవార్త

మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని కదిరి డిఎస్పీ శ్రీలత పేర్కొన్నారు. అంతర్జాతీయ మాధక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పోలీస్, సెబ్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ పాల్గొని పచ్చజెండా ఊపి ర్యాలీని నిర్వహించారు. పట్టణంలో పలు రోడ్లలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ.. యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మాదక ద్రవ్యాలను పూర్తిగా తుదముటి ్టంచాలన్నారు. సమాజంలో యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పోరాడా లన్నారు. వీటిని వాడటం వల్ల భవిష్యత్తు అంధకారం అవుతుందని మానసిక ంగా నాశనం అయ్యే అవకాశం ఉందన్నారు. మాదక ద్రవ్యాలను ఎవరైనా వినియోగిస్తే అలాంటి వారిపైన చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుం టామన్నారు. అనంతరం మానవహారంగా ఏర్పడి మాదక ద్రవ్యా లకు దూరంగా ఉండాలంటూ డిఎస్పీ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిఐలు సూర్యనారాయణ, శివశంకర్‌నాయక్, సెబ్ సిఐ రామ్మోహన్, పలువురు ఎస్ఐలు, విద్యార్థులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## పంట సాగుకు అడ్డుకుంటున్న వ్యక్తి నుండి రక్షణ కల్పించండి

ఓబుళదేవరచెరువు, జూన్ 26, ప్రభాతవార్త : తనకు పిత్రార్జితంగా సంక్రమించిన భూమిలో పంటలు సాగుచేసుకుంటుంటే అడ్డుకుంటున్న వ్యక్తి నుండి తనకు రక్షణ కల్పించి సాగు చేసుకునేందకు అడ్డంకులు తొలగించి తనకు రక్షణ కల్పించాలని కోరుతూ మండలంలోని కొండకమర్ల పంచాయితీ వీరప్పగారిపల్లికి చెందిన రైతు మల్లెల ఈశ్వరయ్య సోమవారం స్పందనలో తహశీల్దార్ రామనాథరెడ్డి, ఎస్సై గోపిలకు వేరువేరుగా వినతిపత్రం అందచేశాడు. మండలంలోని కొండకమర్ల రెవెన్యూ గ్రామ పొలంలో సర్వేనెంబర్ 14-3లో 0.74 శెంట్లు, 14-5లో 1-31 మెత్తం 2.05 శెంట్లు తన తండ్రి మల్లెల గంగులప్ప పేరిట 1979లో ప్రభుత్వం పట్టా మంజూరు చేసిందన్నారు. అప్పటి నుండి ఆ భూమిలో పంటలు సాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్నానన్నారు. అయితే వీరప్పగారిపల్లికి చెందిన గంగాద్రి అనే వ్యక్తి ఫోర్జరీ పత్రాలను సృష్టించి ఈ భూమి తనదేనంటూ అడ్డుకుంటున్నాడన్నారు. ఈ నేపథ్యంలో తాను న్యాయస్థానాన్ని ఆశ్రయించగా తన పత్రాలను కూలకుంషంగా పరిశీలించి సదరు భూమిలో పంటలు సాగుచేసుకునేందు ఇంజెక్షన్ అర్డర్‌ను పాస్ చేసినట్లు ఈ సందర్భంగా వినతిపత్రంలో వెల్లడించినట్లు బాధితుడు ఈశ్వరయ్య తెలిపాడు.

## మండల సమాఖ్య సమావేశం



సమావేశమైన దృశ్యం

అమడగూరు, జూన్ 26 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని అమృత మండల సమాఖ్య ఈసి 2 సమా వేశాన్ని సోమవారం నిర్వహిం చారు. ఈ సమావేశంలో 34 గ్రామ సంఘాలకు గాను 24 గ్రామ సంఘాలు మాత్రమే హాజర య్యారు. ఇందులో పొదుపు వసూళ్లు, అన్ని రకాల అప్పుల వసూళ్లు, గ్రామ సంఘాల పనితీరు. ఎస్‌హెచ్‌జి గ్రేడింగ్, స్త్రీనిధి బకాయి, ఎన్‌పిఎ, పిఎన్‌పిఎ వసూళ్లు,, వివో వార్షిక మహాసభల నిర్వహణ, మండల సమాఖ ్య జమ ఖర్చులు, తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశానికి డిపిఎం రామమోహన్, మండల సమాఖ్యఅధ్యక్షురాలు అనుష, మండల సమాఖ్య ఇసి సభ్యులు, ఎపిఎం గోపాల్, సిసిలు, విఒఎలు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు తెలుసుకున్న జె.సి అశ్మిత్‌రెడ్డి



సమస్యలు తెలుసుకుంటున్న జె.సి అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రిరూరల్, జూన్ 26 ప్రభాతవార్త

మండలంలోని సజ్జలదిన్నె గ్రామంలో సోమవారం తెలుగుదేశం పార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ జె.సి అశ్మిత్‌రెడ్డి విస్తృత ంగా పర్యటించారు. భవిష్యత్తుకు గ్యారంటీ టిడిపి కార్యక్రమంలో భాగంగా ఆయన గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళుతూ ప్రజల యోగక్షేమాలు, వారి స్థితిగతులను అడిగి తెలు సుకున్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, జె.సి అనుచరులు ఒంటెద్దు కేశవరెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## పండ్లతోటల పెంపకంతో రైతులకు‘ఉపాధి’
### - కేంద్ర జలశక్తి అభియాన్ అధికారి రాజేంద్రకుమార్ నేగి



రైతులతో మాట్లాడుతున్న కేంద్ర జలశక్తి అభియాన్ సభ్యులు

నల్లమాడ, జూన్ 26 ప్రభాతవార్త,

పండ్లతోటల పెంపకంలో రైతులు ఉపాధి పొందటమే కాకుండ సమాజానికి పచ్చదనం అందించిన వారవుతారని కేంద్ర జలశక్తి కమిటీ నోడల్ అధికారి రాజేంద్రకుమార్ నేగి పేర్కొన్నా రు. కేంద్ర జలశక్తి అభియాన్ నోడల్ అధికారి అధికారి రాజేంద్రకుమార్ నేగి ఆధ్వర్యంలో శాస్త్రవేత్త రాఖీ, జాయింట్ కమీషనర్, పీడీ రామాజినేయులతో కలిసి సోమవారం మండలంలో పర్యటించి పండ్లతోటలు, ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ముందుగా రెడ్డిపల్లిలో రైతు రవీంద్ర చెందిన మామిడి తోటలో మామిడి మొక్కల మొదళ్లు చట్టు తవ్విన రింగ్ ట్రెంచ్ పనులను పరిశీలించారు. ఇలా చేయడం వల్ల ఉపయోగం ఏంటని వారు రైతులను అడిగి ఆరా తీశారు. నల్లమాడ ఆర్డీటీ కార్యాలయం సమీపంలో అఖిల అనే మహిళా రైతు పొలంలో సాగు చేసిన మామిడి మొక్కలను పరిశీలించారు. మొక్కలను జాగ్రత్తగా సంరక్షించాలని మహిళా రైతుకు సూచించారు. గంగాపురం వద్ద రైతు ఆదినారయణకు చెందిన మామిడి తోటలో సరిహద్దు కందకాలను పరిశీలించి మామిడి చెట్లకు రింగ్ ట్రెంచ్ ఏర్పాటు చేయాలని ఉపాధి సిబ్బందిని ఆదేశించారు. దొన్నికోట వద్ద వెంకటరమణ పొలంలో సాగు చేసిన గులాబి తోటను పరిశీలించారు. రైతు వెంకటరమణ మాట్లాడుతూ తమ కుటుంబంలోని ఐదుగురు సభ్యులు రోజు తో వద్దనే ఉంటూ పనులు చేస్తామని, ఉపాధి హామి పథకం కింద మరో అర ఎకరం పొలంలో గులాబీ సాగుకు అవకాశం కల్పించాలని కేంద్ర బృందాన్ని రైతు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కొండన్న, ఏపిడి శ్రీనివాసరెడ్డి, ఏపిఓ సూర్య నారాయణ, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## అండగా ఉంటా కష్టసుఖాల్లో పాలుపంచుకుంటా
### - బాధిది కుటుంబాన్ని పరామర్శించిన మల్లెల జయరాం



నివాళులు అర్పిస్తున్న మల్లెల జయరాం

ఓబుళదేవరచెరువు, జూన్ 26, ప్రభాతవార్త : ఓడీచెరువు మండలం నల్లగుట్లపల్లికి చెందిన దేరంగుల శ్రీనివాసులు కుటుంబానికి అండగా ఉంటానని వారి కష్టసు ఖాల్లో పాలుపంచుకు ంటానని ఉమ్మడి అనంతపురం జిల్లా వడ్డెర్ల సంఘం అధ్యక్షుడు మల్లెల జయరాం బాధిత కుటుంబానికి కొండంత భరోసా ఇచ్చారు. శ్రీనివాసులు విద్యుత్ షాక్‌తో మృతి చెందిన విషయాన్ని తెలుసుకుని ఆదివారం రాత్రి నల్లగుట్లపల్లికి చేరుకుని మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని ఓదార్చి కష్టసుఖాల్లో పాలుపంచు కుంటానని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ శ్రీనివాసులు మృతి చెందడం ఆ కుటుంబానికి తీరని లోటు అన్నారు. ఆ కుటుంబం త్వరగా కోలుకునేలా ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని ఆ దేవున్ని వేడుకున్నానన్నారు. తన వంతు సాయంగా రూ 5 వేలు అందచేశారు. జయరాం వెంట ఎంపిటిసి శ్రీనివాసులు, వార్డు సభ్యుడు ఆంజనేయులు, వడ్డెర్ల సంఘం నాయకులు పల్లపు జయచంద్రమోహన్, ఆర్ఎంపి కిష్టప్ప, రామిరెడ్డిపల్లి రమణ, పల్లపు ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## విద్యుత్‌షాక్‌తో మృతి చెందిన రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి
### - సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి అంజనేయులు



మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

ఓబుళదేవరచెరువు, జూన్ 26, ప్రభాతవార్త : విదు ్యత్‌షాక్‌తో మృతి చెందిన రైతు దేరంగుల శ్రీనివాసులు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పుట్టపరి నియోజకవర్గ కార్యదర్శి అంజనే యులు డిమాండ్ చేశారు. మండలంలోని వెంకటాపురం పంచా యితీ నల్లగుట్లపల్లికి చెందిన రైతు దేరంగుల శ్రీనివాసులు విద్యుత్‌షాక్‌తో మృతి చెందిన విషయం పాఠకులకు విదితమే. సోమవారం మృతి చెందిన రైతు కుటుంబాన్ని ఆయన పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆనంతరం ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణం స్పందించి మృతి చెందిన రైతు కుటుంబానికి ప్రభుత్వం రూ 10 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. అదే విధంగా కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉదో ్యగం కల్పించి ఆదుకోవాలని ఈ సందర్భంగా ఆంజి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి జేవి రమణ, సిపిఐ నాయకులు చలపతి, వెంకటరమణ, చౌడప్ప, ఇక్బాల్, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాన పంటల పై శిక్షణ కార్యక్రమం



ఉద్యాన పంటల పోస్టర్‌ను విడుదల చేస్తున్న అధికారులు

బుక్కరాయసముద్రం, జూన్ 26 ప్రబాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని రెడ్డిపల్లి కృషివిజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం నేషనల్ హార్టికల్చర్ ఆధ్వర్యంలో ఉద్యాన పంటల పై శిక్షణా కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగ ఏకే శర్మ అడిషనల్ డైరెక్టర్ నేషనల్ హార్టికల్చర్ బోర్డు విజయవాడ, డాక్టర్ మల్లేశ్వరి సభ అధ్యక్షులు విశిష్ట అతితులుగా అగ్రికల్చర్ అడ్వైజరీ బోర్డు వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏకే శర్మ రైతులకు అందించే సబ్సిడి గురించి తెలియజేశారు. అందులో 40 శాతం సబ్సిడి చీని, విమ్మ, దానిమ్మ, ద్రాక్ష, జామ, మామిడి, సపోట, కొబ్బరి, చింత పంటలకు బ్యాంకుల ద్వారా సబ్సిడి అందిస్తామన్నారు. రైతులు ఎప్పటికపుడు బ్యాంకు లను సంప్రదించాలన్నారు. అనంతరం రైతులు శాస్త్రవేత్తలతో చర్చ గోష్ఠి నిర్వహించారు. ఈ సమావేశంలో రైతులు దానిమ్మ, అరటి పంటలలో సమస్య లన్నింటిని తెలియజేశారు. ఈ శిక్షణా కార్యక్రమానికి అనంతపురం, సత్యసాయి జిల్లాల నుండి 80 మంది రైతులు, రేకులకుంట ఉద్యాన శాస్త్రవే త్తలు, కృషివిజ్ఞాన కేంద్ర శాస్త్రదేత్తలు సుదారాణి, మాదవి, శశికళ, చందన, బుక్కరాయసముద్రం ఉద్యానశాఖ అదికారి శైలజ తదితిరులు పాల్గొన్నారు.

